## కేంద్ర మంత్రి కుమారస్వామితో బీఆర్ఎస్ ఎంపీల భేటీ



2

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

గురువారం 03 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఆటిజంను ఆషామాషీగా తీసుకోవద్దు

- సీనియర్ వైద్యుల సూచన..
- భారత్ లోనూ నానాటికీ పిల్లల్లో పెరుగుతున్న ఆటిజం...
- ఐఏపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా.కూరపాటి
- సకాలంలో గుర్తిస్తే ఆటిజం నుండి బాల్యాన్ని కాపాడుకోవచ్చు... సైకియాట్రిక్ వైద్యులు
- ఆటిజం అవగాహన సదస్సుకు ఖమ్మంలో విశేష స్పందన..




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఒకప్పుడు పాశ్చాత్య దేశాల పిల్లలకే పరిమితమైన ఆటిజం నేడు భారతదేశంలోనూ తన ఆనవాళ్లు చూపిస్తోందనీ, రాను రాను భారతదేశంలోని చిన్నారులు సైతం ఆటిజం బారిన పడుతున్నారని ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం (ఏప్రిల్02) సందర్భంగా ఖమ్మం ఐఎంఏ హాల్లో బుధవారం సాయంత్రం ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కె జగదీష్ బాబు తో పాటు పలువురు సీనియర్ వైద్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో మిగతా 2లో..




## యువ వికాసం అమలుకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఏప్రిల్ 14 వరకు యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ
- మండల కార్యాలయాల్లో ఆన్ లైన్ దరఖాస్తుల నమోదుకు సహాయకుల ఏర్పాటు
- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలి
- రాజీవ్ యువ వికాసంపై మండల స్థాయి అధికారులతో సమావేశం

5



## తెలంగాణ గడ్డపై రెవెన్యూ ఉద్యోగుల జైత్రయాత్ర

- రాష్ట్రంలోని ఉద్యోగులను ఐక్యం చేస్తున్న జేఏసీ
- ఇప్పటికే నాలుగు ఉమ్మడి జిల్లాల్లో గ్రాండ్ సక్సెస్
- నేడు పాలమూరు గడ్డపై సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి



3



## మహిళలు వ్యాపారాభివృద్ధి సాధిస్తారు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

4

## హెచ్‌సీయూ భూముల వేలం పాటను ఆపాలి

- సిపిఎం నాయకులు, విద్యార్థుల
- అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ నిరసన
- ఖమ్మంలో ర్యాలీ,దిష్టి బొమ్మ దగ్ధం

4



## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

కారేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆత్మగౌరవంగా బతకాలని, రాష్ట్ర ప్రజల సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అందరి ఆశీస్సులతో ముందుకు వెళ్తుందని సన్న బియ్యంతో పాటుగా రేషన్ దుకాణాలలో భవిష్యత్తులో మరిన్ని నిత్యావసర వస్తువులను ప్రజలకు అందిస్తామని సబ్బండ వర్గాల ఆశీస్సులతో అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యాన్ని తెలంగాణలో నిర్మిస్తున్నామని, ఏ ఒక్క పేదవారు ఆకలితో ఉండకూడదని సదుద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్ వాణిజ్య జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్ మనియార్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీ, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి హనీఫ్, మైనారిటీ సెల్ నాయకులు మజీద్ పాషా , ఎస్ కే షఫీ, కాంగ్రెస్ నాయకులు గడ్డమీది రామారావు, ఆదర్ల రాములు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్రతో ఎంపీ వద్దిరాజు భేటీ



**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయు)భూములను వేలం వేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను వెంటనే నిలువరించాల్సిందిగా బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర,దీవకొండ దామోదర్ రావులు కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు విజ్ఞప్తి చేశారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ రవిచంద్ర,విప్ దామోదర్ రావులు బుధవారం మధ్యాహ్నం ఢిల్లీలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయ్యారు.హైదరాబాద్ గచ్చిబౌలిలో నెలకొన్న సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విలువైన భూములలో 400 ఎకరాలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఎంపీలు మంత్రికి వివరించారు.ఈ భూములలో చెరువులు,కుంటలతో పాటు అరుదైన వృక్ష జాతులు,జింకలు, నెమళ్లు, సరీసృపాలతో జీవ వైవిధ్యం నెలకొని ఉందని,పరిసర ప్రాంతాల వారికి స్వచ్ఛమైన సహజవాయువు దొరుకుతున్నదన్నారు.ఎంతో విలువైన,తమ యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు గాను ఉన్న ఈ భూములను వేలం వేయకుండా నిలువరించాలని కోరుతూ విద్యార్థులు, మేధావులు ఆందోళన బాట పట్టిన విషయాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావులు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి తెచ్చారు.మంత్రి వెంటనే స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎంపీలకు హామీనిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీల వెంట రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,బీఆర్ఎస్వీ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,తుంగబాలు, సెంట్రల్, ఉస్మానియా యూనివర్సిటీలకు చెందిన పలువురు విద్యార్థి నాయకులు ఉన్నారు.

# ఆటిజంను ఆషామాషీగా తీసుకోవద్దు

(మొదటిపేజీ తరువాయి..)

భారత్‌తో సహా ఆటిజం అనే అరుదైన లక్షణం చిన్నారులను వెంటాడుతుందన్నారు. ముఖ్యంగా చిన్నారుల తల్లిదండ్రులు వారిని ఒంటరిగా వదిలివేయడం, పిల్లలతో పేరెంట్స్ సక్రమంగా స్నేహ సంబంధాలు కొనసాగించకపోవడం, నిత్యం పని ఒత్తిడితో పిల్లలను సరిగా పట్టించుకోకపోవడం, ఫలితంగా చిన్నారులు ఆటిజం ప్రారంభం అవుతుందన్నారు. ఎవరితోనూ కలవకపోవడం, సమాజానికి, వ్యక్తులకు, దూరంగా ఉండడం, చిరాకుగా ఉంటూ.. ఎవరిమాటా వినకపోవడం, వారికి నచ్చినట్టుగా ప్రవర్తించడం, తల్లిదండ్రుల మాట వినకపోవడం, సూటిగా చూస్తూ మాట్లాడలేకపోవడం, తదితర లక్షణాలు అన్ని ఆటిజం పరిధిలోకి వస్తాయి అన్నారు. తల్లిదండ్రులు జాగ్రత్త వహించి తమ చిన్నారుల పట్ల తగు సూచనలు పాటించకపోతే చిన్నారులు ఆటిజం బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు.

**ఆటిజం అవగాహన సదస్సుకు విశేష స్పందన...**

బుధవారం సాయంత్రం ఖమ్మం ఐఎంఏ హాలులో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆటిజం అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పలువురు సీనియర్ వైద్యులతో పాటు ఆర్థిజం పిల్లల తల్లిదండ్రులు నగరానికి చెందిన లయన్స్ క్లబ్ బాధ్యులు, ఖమ్మం నగర ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... పిల్లలను ఆటిజం బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లిదండ్రుల పైనే ఉందన్నారు. తల్లిదండ్రులు జాగ్రత్త వహిస్తే బాల్యం ఆటిజం బారిన పడే అవకాశం లేదన్నారు. అందుకుగాను తల్లిదండ్రులలో ఆటిజం పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ సూచించారు. తల్లిదండ్రులలో అవగాహన లేకపోతే, పిల్లలను ఒంటరిగా వదిలేస్తే, మరింత మంది ఆటిజం బారిన పడే ప్రమాదం ఉందని డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఆటిజం బారిన పడిన చిన్నారులకు సంబంధించి













వీడియోను ప్రదర్శించి పిల్లల తల్లిదండ్రులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు, ఖమ్మం నగరానికి చెందిన డాక్టర్ స్వప్న, సీనియర్ వైద్యులు డాక్టర్ వై ప్రసాద్ డాక్టర్ వీరేందర్ చిట్టె, డాక్టర్ సతీష్ బాబు, డాక్టర్ శివకృష్ణ డాక్టర్ వంశీధర్, డాక్టర్ కుసుమరాజు రవికుమార్, డాక్టర్ ప్రణహిత్ రెడ్డి, డాక్టర్ బ్రహ్మ కుమార్, డాక్టర్ వంశీ మమత మెడికల్ పీజీ సైకియాట్రిక్ స్టూడెంట్స్, లయన్స్ క్లబ్ బాధ్యులు పూర్ణచంద్రరావు, విశ్వేశ్వరరావు, ఖమ్మం బటర్ ఫ్లై స్పెషల్ వింగ్స్ థెరపి సెంటర్ బాధ్యులు ఆకుల లక్ష్మీ, విజయ, అంకుర హాస్పిటల్స్ కు చెందిన పీడియాట్రిక్ వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్ కిరణ్ , మమత మెడికల్ కాలేజ్ పీజీ విద్యార్థులు డాక్టర్ ఆదిత్య, డాక్టర్ ప్రీతి, డాక్టర్ మౌనిక, డాక్టర్ వేణు, డాక్టర్ విజయ్ కాంత్, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ నిహారిక, డాక్టర్ హారిక, డాక్టర్ ఆయిషి, డాక్టర్ శ్రీకర్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ సన, డాక్టర్ ప్రణతి, డాక్టర్ రియా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ వైద్యులను డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# కేంద్ర మంత్రి కుమారస్వామితో బీఆర్ఎస్ ఎంపీల భేటీ



**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు,మాజీ మంత్రులు జోగు రామన్న, శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ తదితర ప్రముఖులు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావుల నాయకత్వాన మాజీ మంత్రి రామన్న ఆదిలాబాద్ వద్ద నెలకొన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ప్లాంటును తిరిగి తెరిపించాల్సిన అవసరం గురించి



వివరించారు.బాగా వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా ను అభివృద్ధి చేసేందుకు గాను అప్పటి కేంద్ర ప్రభుత్వం సీసీఐను నెలకొల్పిందని చెప్పారు.కొన్నేళ్లుగా ఈ కర్మాగారాన్ని మూసివేయడంతో వందలాది మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోవడంతో వారి కుటుంబాలతో పాటు వేలాది మంది ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావులు మంత్రి కుమారస్వామి దృష్టికి తెచ్చారు.సీసీఐ ప్లాంటును పునరుద్ధరించాల్సిందిగా డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి రామన్న ఆధ్వర్యాన ఢిల్లీకి వచ్చిన వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన నాయకులు ఆదిలాబాద్ లో కొనసాగుతున్న నిరసన కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రికి వివరించారు.ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర దామోదర్ రావు, మాజీ మంత్రులు రామన్న, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ శ్రవణ్ కుమార్, నాయకులు అందజేసిన వినతిపత్రాన్ని సావధానంగా చదివిన మంత్రి కుమారస్వామి ప్రభుత్వం తప్పక పరిశీలిస్తుందని హామీనిచ్చారు.మంత్రి కుమారస్వామిని కలిసిన వారిలో బీఆర్ఎస్వీ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,తుంగబాలు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ గడ్డపై రెవెన్యూ ఉద్యోగుల జైత్రయాత్ర

- రాష్ట్రంలోని ఉద్యోగులను ఐక్యం చేస్తున్న జేఏసీ
- ఇప్పటికే నాలుగు ఉమ్మడి జిల్లాల్లో గ్రాండ్ సక్సెస్
- నేడు పాలమూరు గడ్డపై సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకుంటూ రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ తన జైత్రయాత్రను సగర్వంగా కొనసాగిస్తోంది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ సారధ్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అన్ని జిల్లాల్లోనూ విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సమ్మేళనాలలో రెవెన్యూ ఉద్యోగులు సాధించిన విజయాలను, పెండింగ్‌లో ఉన్న సమస్యలను గురించి చర్చించుకుంటూ భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నేడు 3.04.2025న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్ పట్టణంలో మధ్యాహ్నం 3గంటలకు సుదర్శన్ కన్వెన్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం జరుగనుంది. ఉమ్మడి జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్, జోగులాంబ, గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ నాయకులు పాల్గొంటారు. 4.04.2025న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల పట్టణంలో మధ్యాహ్నం 3గంటలకు ఆత్మీయ సమ్మేళనం జరుగనుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలలోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా జిల్లాలు. తేది: 5.04.2025న ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట పట్టణంలో ఉదయం 11గంటలకులి ఆత్మీయ సమ్మేళనం జరుగనుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల ఉద్యోగ జేఏసీ నాయకులు పాల్గొంటారు. మన కోసం మనం నిర్వహించుకుంటున్న ఆత్మీయ సమ్మేళనాలలో రెవెన్యూ ఉద్యోగులుగా మీరంతా అధిక సంఖ్యలో తప్పకుండా పాల్గొనాలని రాష్ట్ర జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడుకు ధన్యవాదాలు

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆదిలాబాద్ నుంచి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు సానుకూలత వ్యక్తం చేయడం పట్ల హర్షం ప్రకటిస్తూ పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నిజాం కాలంలో సైనిక అవసరాల కోసం ఆదిలాబాద్ వద్ద ఎయిర్ స్ట్రిప్ నిర్మించడం జరిగింది. మామూనూరుతో పాటు ఆదిలాబాద్ నుంచి కూడా విమానాలను నడిపించాల్సిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలతో పాటు పౌర విమానయాన మంత్రి రాంమోహన్ ను కలిసి వినతిపత్రమివ్వడం తెలిసిందే.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో మాట్లాడుతూ, తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ నుంచి మాత్రమే పౌర విమానాలు నడుస్తున్నాయని, మామూనూరులో పనులను మరింత వేగవంతం చేయాలని, కొత్తగూడెం, నిజామాబాద్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరడం తెలిసిందే.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో కూడా ఈ విమానాశ్రయాల ఏర్పాటు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరుతూ లేఖలు రాసిన విషయం విదితమే.బీఆర్ఎస్ ఎంపీలు నలుగురు తనను కలిసి విజ్ఞప్తి చేయడం, తర్వాత రవిచంద్ర సభలో మాట్లాడుతూ కోరడంతో మంత్రి నాయుడు సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారుల కు తగు ఆదేశాలిచ్చారు. దీంతో,ఆదిలాబాద్ నుంచి సర్వీసులు ప్రారంభించేందుకు భారత వాయుసేన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.పౌరవిమాన సేవలకు భారత వాయుసేన అనుమతినివ్వడంతో బీఆర్ఎస్ ఎంపీలు సంతోషం ప్రకటించారు.ఈ విమానాశ్రయాన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ),భారత వాయుసేన (ఐఏఎఫ్) సంయుక్త ఉపయోగించుకుంటాయని సమాచారం.ఎయిర్‌పోర్ట్ రన్‌వే పునర్నిర్మాణాన్ని, టర్మినల్,మౌలిక వసతుల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టి ఆరు నెలలో పూర్తి చేయాల్సిందిగా మంత్రి రాంమోహన్ సంబంధిత అధికారులను ఆదేశించి సానుకూల నిర్ణయం తీసుకోవడం పట్ల బీఆర్ఎస్ ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.






# సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది

- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్

**కామేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొమ్మినేపల్లి 1 రేషన్ షాప్ లో బుధవారం నాడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు పథకాలను విజయవంతంగా నిర్వహిస్తూ, మేనిఫెస్టోలో లేని రాజీవ్ యువ వికాస పథకం, సన్న బియ్యం పంపిణీ పథకాలను ప్రారంభించటం జరిగిందని, అంతేకాకుండా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3.86 కోట్ల మందికి సన్న బియ్యం మంజూరు చేయడం దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సన్న బియ్యం పథకము వలన బ్లాక్ మార్కెట్లో సైతం బియ్యం రేటు తగ్గిపోయిందని, ప్రభుత్వం ఇచ్చే ఈ సన్న బియ్యం లో పోషక విలువలు పుష్కలంగా ఉన్నాయని, దీనివలన రక్తహీనత సమస్య, క్యాల్షియం లోపం,తో ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని, చిన్నపిల్లలకు కూడా పౌష్టికాహారం లాగా ఉపయోగపడుతుందని, ఉచితంగా ఇచ్చే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు కస్తూరిబాయి, మాజీ ఉపసర్పంచ్ ధరావతు లాలు, రేషన్ షాప్ డీలర్ల జిల్లా కార్యదర్శి బానోతు నరసింహ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ మేకపోతుల మహేష్, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎస్ కే రబ్బానీ పాషా శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ వల్లం కొండ రాములు, చిర్రా అచ్చయ్య భానోత్ రామచంద్రు, పిట్టల ఉపేందర్, బొమ్మగాని నాగేంద్రబాబు, గుండ్ల వెంకన్న మంద రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షమ పథకాలలో ఇదొక పథకం అదే ప్రతి పేదవారు అకలితో అలమటించకుండా ఉండాలని పౌష్టికాహారం అందాలని సదుద్దేశంతో సన్నబియ్యాన్ని అందించాలని అందిస్తుంది..బుధవారం వైరా మండలం వల్లపురం గ్రామంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతులమీదుగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు గతంలోని ఇప్పుడు కూడా అందిస్తూ ఉన్నది కానీ ఈ పదివేల లో బిజెపి ప్రభుత్వం నిరంకుశ పాలనకు దారితీసి ఈ దేశాన్ని దివాలాస్థితికి తీసుకొచ్చిందని ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం జరగకుండా వాళ్లతో పాటు ఉన్న కొంతమంది వ్యాపారవేత్తల కొరకు పనిచేస్తుందని ఈ సందర్భంగా గ్రామ గ్రామాన బిజెపి నిరంకుశ పాలనను వివరిస్తూ రాజ్యాంగంపై ఏ విధమైన విద్వాంసకాండ జరుగుతుందో ప్రజలకు వివరించాలని దాంట్లో భాగంగానే జై బాపు జై భీమ్ జై సం వేదాన్ కార్యక్రమాన్ని తీసుకొని దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తూ ముందుకు సాగుతు న్నామని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జాతీయ జెండాను చేత పట్టుకొని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ద్వారా ఈ కార్యక్రమాన్ని ముందుకు సాగిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమం జాతీయ జెండాతో యాత్ర కొనసాగుతున్న తెలియజేశారు... ఈ కార్యక్రమంలో వల్లపురం గ్రామం కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల సత్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, పాలేటి నరసింహారావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, పొట్టపల్లి శ్రీను, మచ్చ బుజ్జి, శ్రీరామనేని తిరుపతి రావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వల్లపురం గ్రామ నాయకులు కమ్మల సీతమ్మ, మాజీ ఎంపీటీసీ, ఆదర్శ రైతు తుమ్మల రాజా ప్రతాప్, ఏలూరి పుల్లారావు, ముర్రి ఇరాయిలు, ఏపూరి వెంకట్, వేల్పుల రామారావు, చింతమళ్ళ సుమన్, తుమ్మల సుధీర్, వేల్పుల మురళి, వేల్పుల కిరణ్, పాల్గొన్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అరెస్టు

**తల్లాడ, కెరటం న్యూస్ ప్రతినిధి**



తల్లాడ మండల కేంద్రంలోని రంగం బంజర గ్రామంలో తన నివాసం వద్ద నుండి లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్. దశరధ్ నాయకుని రాష్ట్ర కార్యదర్శి తేజ బాలాజీ నాయకును. మండల నాయకుడు బానోతు సాయి నాయకును తల్లాడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సీఎం గారి ఇంటి ముట్టడిస్తారని. అర్ధరాత్రి హౌస్ అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు లంబాడోళ్ళకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని వారు సీఎం రేవంత్ రెడ్డి గారిని వారు కోరినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తేజావత్.బాలాజీ నాయక్ బానోత్.సాయి నాయక్ పాల్గొన్నారు.

# యువ వికాసం అమలుకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఏప్రిల్ 14 వరకు యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ
- మండల కార్యాలయాల్లో ఆన్ లైన్ దరఖాస్తుల నమోదుకు సహాయకుల ఏర్పాటు
- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలి
- రాజీవ్ యువ వికాసంపై మండల స్థాయి అధికారులతో సమావేశం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, రాజీవ్ యువ వికాసంపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల క్రింద 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తులు స్వీకరిస్తున్నా మని అన్నారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఓబిఎంఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ను మంచి కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ తో ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు సహకారం అందించాలని అన్నారు. గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ లపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలు మాత్రమే యాక్సెప్ట్ చేయడం జరుగుతుందని, లబ్దిదారులకు అర్హత ఉంటే తహసిల్దార్ ఫాస్ట్ ట్రాక్ లో అవసరమైన సర్టిఫికెట్ జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్దిదారులకు అవసరమైన బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని అన్నారు. మనకు వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి ప్రాక్టికల్ గా నడిచే యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజావాణి తరువాత సమావేశం నిర్వహించి దరఖాస్తుల స్క్రూటినీ, చేపట్టాల్సిన చర్యల పై చర్చించాలని అన్నారు. సెక్టార్ స్పెసిఫిక్ యూనిట్ లను సంబంధిత అధికారులు తప్పనిసరిగా సర్టిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 14 తర్వాత రాజీవ్ యువ వికాసం క్రింద వచ్చిన దరఖాస్తులు, ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో ధృవీకరించిన దరఖాస్తులలో కొంత శాతం జిల్లా స్థాయి అధికారులు మరొకసారి పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. జూన్ నెల నాటికి యూనిట్ల గ్రౌండింగ్ కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం సంబంధిత లబ్దిదారులు లేదా కుటుంబ సభ్యులు మాత్రమే దరఖాస్తు చేయాలని, ఇతరులు దరఖాస్తు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పబ్లిక్ తో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో ఓపిక ఉన్న అధికారులను పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంక్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల వద్ద మోడీ ఫోటో ఏర్పాటు చేయండి

- కేంద్ర సహాయంతోనే సన్న బియ్యం పంపిణీ
- జిల్లా కలెక్టర్‌కు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి వినతి
- ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కేంద్రానిదే



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలోని రేషన్ షాపుల వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను కోరారు. కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించేందుకు ఈ చర్య తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయబడుతున్న సన్న బియ్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, దీనిని నిలువరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**కేంద్ర సహాయంతోనే సన్న బియ్యం పంపిణీ**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత రేషన్ పంపిణీ కార్యక్రమంలో ప్రధాన భాగస్వామ్యం కేంద్రానిదేనని కోటేశ్వరరావు తెలిపారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం దీన్ని పూర్తి గా తన పేరుతో ప్రచారం చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. "ప్రతి రేషన్ షాప్ వద్ద మోడీ ఫోటోతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, కేంద్రం అందిస్తున్న సహాయాన్ని ప్రజలకు తెలియజేయాలి. ఇందులో నిజమైన ధ్రువీకరణ ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు.

**కలెక్టర్ సానుకూల స్పందన**

జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ బీజేపీ నాయకుల వినతిని స్వీకరించారు. రేషన్ షాపుల వద్ద ప్రధాని మోడీ ఫోటో ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**





అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, లాఠీ చార్జీలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, యూనివర్సిటీలో భూములు, అడవులు, పక్షులు అందమైన వృక్షాలు, ప్రకృతిని కాపాడాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమి విక్రయాన్ని విరమించుకోవాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జీ చేయటాన్ని, విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన సిపిఐ(ఎం) పార్టీ, ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ జీవ వైవిధ్యం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, లేకపోతే ప్రజల మనుగడ ప్రమాదంలో పడుతుందని, విభిన్న రకాల వృక్షాలు, పక్షులు, జంతువులు, జలచరాలు, క్షీరదాలకు నిలయమైన హైదరాబాదుకు ఊపిరితిత్తులు లాగా స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అమ్మడాన్ని ప్రకృతి ప్రేమికులు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకించాలని కోరారు. ప్రభుత్వం అమ్ముతున్న 400 ఎకరాల భూమిలో 734 రకాలకు చెందిన నాలుగు లక్షల వృక్షాలు, 223 రకాల జాతులకు చెందిన పక్షులు, నక్షత్ర తాబేళ్లు, జింకలు, దుప్పులు, నెమళ్లు జీవ వైవిధ్యంతో నివసిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తున్న అడవులు ఉన్నాయని తెలిపారు. యునివర్సిటీ అభివృద్ధి కోసం ఉపయోగించాల్సిన భూములను ప్రభుత్వం తమ మనుగడ కోసం అమ్ముకోవడం తగదని హితవు పలికారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు అనుసరిస్తూ ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెంచిందని విమర్శించారు. విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించి మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడాన్ని, శాంతి యుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జీ చేయడాన్ని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థులు, నాయకుల మీద పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన విద్యార్థులు, సిపిఎం నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్, రాచబంటి భత్తిరన్న, హరి వెంకటేశ్వరావు, కామినేని రవి, సంక్రాంతి పురుషోత్తమరావు, యనమద్ది రామకృష్ణ, తాళ్లూరి నాగేశ్వరరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, మాడపాటి వెంకటి, కురుగుంట్ల శ్రీనివాసరావు, వెల్బుల మైఖేల్, నల్లమల కోటేశ్వరావు, పొసంగులపాటి చలపతిరావు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.219 కోట్ల ట్రైకార్ రుణాలు వెంటనే విడుదల చేయాలి

**గిరిజన సంఘాల జేఏసీ డిమాండ్**



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ట్రైకార్ బకాయి రుణాలు 219 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మూడావత్ గోపి నాయక్ ల అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ ధర్మానాయక్, ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాణాపురం రఘు, ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కందాల వెంకటేశ్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సీనియర్ నాయకులు శంకర్ నాయక్, గిరిజన సంఘాల నాయకులు మేడ సుశీల, బానోత్ భిక్షునాయక్, మూడావత్ లోక్యా నాయక్, కృష్ణ నాయక్, సభావట్ రవి నాయక్, శివ నాయక్, వడిత్య సరిలాల్ నాయక్, రమావత్ చత్రునాయక్, జాటోత్ రెడ్యా నాయక్, ఉపేంద్ర, రాధిక, జె.బీరయ్య, జె. వీరన్న, వనం నాగయ్య, జె. శీను, జె. అర్జున్, వనం అంజి ను పాల్గొని ప్రసంగించారు.